నేడు హనుమాన్ చాలీసా పారాయణం

రుద్రూర్: మండల కేంద్రంలోని పెద్ద హనుమాన్ మందిరంలో శనివారం ఉదయం 8గం.టకు హన్మాన్ చాలీసా, శ్రీ రామరక్ష స్తోత్రం సామూహిక పారాయణం ఉంటుందని ఆలయ కమిటీటి సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులు సకాలంలో హాజరు కావాల్సిందిగా వారు కోరారు.










కోటగిరిలో యజ్ఞం నిర్వహిస్తున్న భక్తులు


అంబం (ఆర్)లో అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న గ్రామస్తులు

జయ జయహే మహిషాసురమర్ధిని


కమ్మర్‌పల్లిలో పూర్ణాహుతి నిర్వహిస్తున్న భక్తులు


ఆర్మూర్‌లో చండీయాగం నిర్వహిస్తున్న భక్తులు


అంక్సాపూర్‌లో..

సాక్షి నెట్‌వర్క్: ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం అమ్మవారు మహిషాసురమర్ధిని అవతారంలో భక్తులకు దర్శనమిచ్చింది. ఈ సందర్భంగా అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు, హోమాలు, కుంకుమార్చనలు నిర్వహించారు. ప్రత్యేక నైవేధ్యాలు సమర్పించారు. అలాగే పలు మండపాల వద్ద అన్నదానాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. నందిపేటలో దుర్గామాత మండపం వద్ద మహిళలు బతుకమ్మ పాటలు పాడుతూ ఆడారు. రుద్రూర్‌లోని రేణుక ఎల్లమ్మ దేవి ఆలయం వద్ద ఎల్లమ్మ నాటకాన్ని ప్రదర్శించారు.


కాల్‌పూర్‌లో ఎస్సై హరిబాబుకు జ్ఞాపిక ప్రదానం


తాడ్‌బిలోలి గ్రామంలో..

ఘనంగా మహార్నవమి వేడుకలు.

ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల పరిధిలో శుక్రవారం మహార్నవమి (మానాయి) వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఇళ్ల వద్ద వాహన పూజలు నిర్వహించారు. రైతులు పంటలు చల్లంగా ఉండాలని కోరుతూ పంటపొలాల వద్ద మైసమ్మ పండుగలు చేశారు. గ్రామ పంచాయతీల్లో ట్రాక్టర్లకు వాహన పూజ నిర్వహించారు. విద్యుత్ సబ్‌స్టేషన్‌ల వద్ద బలిపూజ నిర్వహించారు.


మంగళ్‌పాడ్‌లో..


వేంపల్లిలో వాహన పూజ చేస్తున్న జీపీ సిబ్బంది


నందిపేటలో దుర్గాదేవి మండపం వద్ద దాండియా ఆడుతున్న మహిళలు


నందిపేటలో మహాకాళి రూపంలో అమ్మవారు

నేడు దసరా ఉత్సవాలు

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని జంబిహనుమాన్ ఆవరణలో దేవాదాయశాఖ శ్రీజంబిహనుమాన్ దేవస్థానం ఆధ్వర్యంలో శనివారం దసరా ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో రవీందర్ ఒక ప్రకటనలో తెలిపారు. సాయంత్రం 4గంటల నుంచి రావణ సంహారం, ఆర్కెస్ట్రా ప్రోగ్రాం నిర్వహిస్తున్నామని అన్నారు.

సౌదీఅరేబియాలో బతుకమ్మ వేడుకలు


రియాద్‌లో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న తెలుగు మహిళలు


ఆర్మూర్ పట్టణంలో..

బాల్కొండ: సౌది అరేబియా రాజధాని రియాద్‌లో శుక్రవారం బతుకమ్మ వేడుకలను తెలుగు మహిళలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చారు. అనంతరం ఇళ్ల ఆవరణలో ఏర్పాటు చేసి, బతుకమ్మ పాటలతో, కోలాటంతో అలరించారు.

ఆర్మూర్, బాల్కొండ నియోజకవర్గాల్లో..

సాక్షినెట్‌వర్క్: ఆర్మూర్, బాల్కొండ నియోజకవార్గల్లోని పలు మండలాల్లో శుక్రవారం బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మహిళలు, యువతులు వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చారు. గౌరమ్మను ఏర్పాటు చేసి, భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అనంతరం బతుకమ్మలను స్థానిక చెరువుల్లో నిమజ్జనం చేశారు.


హుస్నాబాద్ కాలనీలో..


రెంజర్లలో బతుకమ్మతో సునీల్‌రెడ్డి


కోలాటం ఆడుతున్న మహిళలు, యువతులు

విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

రుద్రూర్: హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో దేవీ విగ్రహన్ని ధ్వంస చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా బీజేపీ ఓబీసీ ప్రధాన కార్యదర్శి సుధాకర్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం రుద్రూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... హిందూ మందిరాలపై, శోభాయాత్రలపై ఇటీవల దాడులు అధికమయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా నిందితులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన



పెర్కిట్(ఆర్మూర్): ఆలూర్‌లో శుక్రవారం దేగాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. డాక్టర్ దినేష్ మాట్లాడుతూ.. ప్రజలు ఇంటితో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం ఇళ్ల వద్ద నీటి నిల్వలను తొలగింప చేశారు. వైద్య సిబ్బంది జమున, రాజగంగు, నాగలత, పద్మ, భూలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

కెరీర్ గైడెన్స్‌పై..



పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండలం అంకాపూర్ గ్రామంలో శుక్రవారం కంటం ఫౌండేషన్ ఆధ్వర్యంలో డిగ్రీ విద్యార్థులకు కెరీర్ గైడెన్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు, ఎన్నారై కంటం రవీందర్, కంటం మనోరమా ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా వి ద్యార్థులు తమ నైపుణ్యాలను పెంపొందించుకుంటూ లక్ష్యాలను చేరుకోవాలన్నారు. వీడీసీ చైర్మన్ సల్ల మోహన్ రెడ్డి, రాచకొండ చంద్ర శేఖర్, బోగి తిరుమల రావు, విద్యార్థులు పాల్గొన్నారు.

అవినీతిపై విచారణ చేపట్టాలి

బోధన్: ధర్పల్లి మండలం సీతాయిపేట్ గ్రామంలో పింఛన్ డబ్బుల పంపిణీలో అవినీతి, అక్రమాలు చోటుచేసుకుంటున్నాయని, కలెక్టర్ స్పందించి విచారణ జరిపించాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గైని రాములు, యేశాల గంగాధర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మృతి చెందిన పలువురు లబ్ధిదారులు, బతికి ఉన్నట్టు రికార్డులు చూపించి, వారికి సంబంధించిన నెలసరి పింఛన్ డబ్బులు పక్కదారి పట్టించారనే ఫిర్యాదులు తమ దృష్టికి వచ్చాయని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అనేక చోట్ల ఇలాంటి పరిస్థితి నెలకొందని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలన్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

స్క్రీన్-1 -	మార్టిన్(తెలుగు)=9.00 3.30 10.10, జిగ్రా(తెలుగు)-12.10, వేట్టయన్(తెలుగు)-6.40
స్క్రీన్-2 -	దేవర పార్ట్-1 (తెలుగు) - 11.15 2.50 6.25 10.00
స్క్రీన్-3 -	వేట్టయన్ (తెలుగు) - 9.40, 4.00, 10.20, మా నాన్న సూపర్ హీరో (తెలుగు) - 1.10, 7.30
స్క్రీన్-4 -	విశ్వం (తెలుగు)- 9.30 12.45 4.00 7.15 10.30

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	విశ్వం(తెలుగు)-10.30 4.25 10.20 దేవర పార్ట్-1 (తెలుగు)- 7.10
స్క్రీన్-2	మా నాన్న సూపర్ హీరో -10.30,4.35 వేట్టయన్(తెలుగు)-1.30 7.30
స్క్రీన్-3	వేట్టయన్ - 10.30,4.20,10.30 మా నాన్న సూపర్‌హీరో - 7.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	జిగ్రా(తెలుగు)-12.15 దేవర పార్ట్-1(తెలుగు)- 3.35 మా నాన్న సూపర్ హీరో(తెలుగు)-7.10 మార్టిన్(తెలుగు)-10.10
స్క్రీన్-2	విశ్వం(తెలుగు)-12.35 3.50 7.05 10.20
స్క్రీన్-3	వేట్టయన్(తెలుగు)-11.50,8.30,10.00 మార్టిన్(తెలుగు)-3.20
స్క్రీన్-4	మార్టిన్(తెలుగు)-10.00 మా నాన్న సూపర్ హీరో(తెలుగు)-1.10 జిగ్రా(తెలుగు) -7.20
లలితామహల్	దేవర పార్ట్-1(తెలుగు)
దేవి	మార్టిన్ (తెలుగు)
నటరాజ్	విశ్వం (తెలుగు)
విజయ్	దేవర పార్ట్-1(తెలుగు)

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	77,900	వెండి (కిలో)	93,800
22 క్యారెట్స్	71,872	- నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు

చికెన్	ధరలు	డ్రెస్సేడ్	200
	(కిలోకు)	లైవ్	140
స్కిన్‌లెస్	240	మటన్	800



రుణమాఫీ చెక్కుల పంపిణీ

ఎడపల్లి(బోధన్): మండలంలోని జానకంపేట పీఏసీఎస్ సొసైటీలో గతంలో పంట రుణాలు తీసుకున్న రైతులకు రుణమాఫీ వచ్చిందని జానకంపేట పీఏసీఎస్ చైర్మన్ మిద్దె నరేందర్ తెలిపారు. ఈమేరకు శుక్రవారం ఆయన పాత రైతులతోపాటు, కొత్త రైతులకు రుణాల చెక్కులను అందజేశారు. డైరెక్టర్లు బిల్లా సాయిలు, సాయిలు, బండారి లక్ష్మణ్, గద్ద సాయిలు, సీఈవో గంగారెడ్డి, సొసైటీ సిబ్బంది ఉన్నారు.

ధాన్యాన్ని దళారులకు అమ్ముకోవద్దు

వేల్పూర్: కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి వరి ధాన్యం కొనుగోలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, రైతులు తొందరపడి దళారులకు ధాన్యం అమ్ముకోవద్దని వేల్పూర్ ఏఎంసీ వైస్ చైర్మన్ గడ్డం నర్సారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే సోయాబీన్ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిందని, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు కూడా ఏర్పాటు చేస్తుందని చెప్పారు. అంతేగాక సన్న రకాలకు రూ. 500 బోనస్ ఇస్తూ కొనుగోలు చేస్తుందన్నారు. గతంలో కొన్ని సహకార సంఘాలు రైతులను ఇబ్బంది పెట్టాయని, దాంతో ఐకేపీ ఆధ్వర్యంలో కేంద్రాలు ఏర్పాటు చేయించారన్నారు.



సంక్షిప్తం

జీపీ కార్మికులకు దుస్తుల పంపిణీ

బాల్కొండ: ముప్కాల్ మండలం రెంజర్ల గ్రామ పంచాయతీలో సఫాయి కార్మికులకు దసర కానుకగా శుక్రవారం జీపీ నుంచి నూతన దుస్తులను అందజేశారు. కార్యదర్శి నరేశ్, జీపీ సిబ్బంది పాల్గొన్నారు.

బీమా చెక్కు అందజేత

వేల్పూర్: మండలంలోని పడగల్ గ్రామానికి చెందిన గొడికె రమేశ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించాడు. బాధిత కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ తరపున రూ. 2లక్షల ప్రమాద బీమా చెక్కును శుక్రవారం బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి తన క్యాంపు కార్యాలయంలో అందజేశారు. నాయకులు నాగధర్‌రెడ్డి, రాములు, హన్మంత్‌రెడ్డి, రాజ్‌కుమార్, శ్యాంరావ్ పాల్గొన్నారు.

శిలాఫలకాల ఏర్పాటు

నందిపేట్(ఆర్మూర్): మండల కేంద్రంలోని గ్రామ దేవతల ఆలయ పునర్నిర్మాణానికి విరాళాలు అందించిన దాతల పేర్లతో ఏర్పాటు చేసిన శిలాఫలకాలను శుక్రవారం శ్రీకేదారీశ్వర ఆశ్రమ వ్యవస్థాపకులు మంగిరాములు మహరాజ్ ప్రారంభిచారు. నాయకులు భరత్, సాయికృష్ణరెడ్డి, కొండాపురం నర్సయ్య, ఎర్రంముత్యం, నవీన్, రాజు, బరికిలింగం, మచ్చర్ల చిన్న సాయిలు, మచ్చర్ల సాయన్న, గాండ్ల నర్సాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.